# ఇదోరకం వరవిక్రయం

దేవీనవరాత్రాలు జరుగుతాయి మాఅమ్మా నాన్నే అమ్మవారి ప్రతిష్ఠజరిపారు. మనవాళ్లంతా కలిసి గుడికట్టించారు, పోయిచూసొద్దాంరా. ఆహ్వానపత్రిక పంపాడు ముఖ్య అర్చకుడు కుంకుమపూజా అభిషేకం, లక్షపత్రి పూజా చేస్తారుట అని మెల్లిగా చెప్పాడు గిరిబాబు అతని అసలుపేరు గోవర్ధనగిరిధారి బళ్లోచేరినప్పుడు తానే తన పేరును చిన్నది చేశాడు.

హేమలత గిరిబాబును వింత మనిషిని చూసినట్టు చూసింది దైవభక్తి యెప్పుడలవడింది? ఇందులో మోసమేమిటో? అనుకున్నది, కాని కూడా వస్తానన్నాడు గదా అని ఒప్పుకున్నది.

దేవీనవరాత్రాలు జరుగుతూనే వున్నాయి సంగీత కచేరీలు, నాట్యము, వేదవఠనమ, తరంగాలు పాడే విద్వాంసులు గీతగోవిందం ఆలాపించేపండితులు, రామదాసుకీర్తనల మాధుర్యం వినిపించేవారు. త్యాగరాజకీర్తనలు పాడేవారు, వీరబ్రహ్మంగారి తత్త్వాలు వినిపించేవారు, జోరుగా జరుగుతున్నాయి విరామంలేకుండా. అమ్మవారి సహస్రనామాలు, అష్టోత్తరాలు, నవావరణకృతులు, దేవిలీలలు మంగళంచేశంభురాణి. మహిషాసురాదమనీ జయమంగళమిదేజననీ, బాలా త్రిపురసుందరి! పాలించవే తల్లి, అనే మంగళారతులు దివ్య హారతిచ్చినప్పుడు పుణ్యస్త్రీలు పాడుతున్నారు.

ఒక ఆశ్రమం నడుపుతున్నామె దేవీభాగవతం చదివి అర్థం చెపుతున్నది, మరొక మఠంనడిపే అమ్మ దండకాలు దీర్ఘసమాలతో నిండివున్నావి గుక్కబట్టి వల్లెవేస్తున్నాది జయ

జననీ సుధాసముద్రాంత హృద్యాన్మణి ద్వీపకల్ప ధృమా కల్ప! కాంతారవాసప్రియే! కృత్తివాసప్రియే! సాదరారబ్ధ సంగీతసాహిత్య! తీయనిగొంతు.

అయిదు రోజులు గడిచేవ్పటికి, నవరాత్రులపేరు పెట్టి అమ్మవారి ఆరాధన చూడాలనే మిషతో యెందుకు తోలుకొచ్చాడో గిరిబాబు హేమలతకర్థమైంది అతనివేపు వారంతా, హాస్యాలాడుతున్నట్టు నటిస్తూ, బాగా గేలి చేస్తున్నారు. వ్యంగ్యంగా మాట్లాడుతూ అంటిస్తున్నారు. యెత్తిపొడుపుమాటలూ, సూటిపోటీమాటలూ దొర్లాయి మంచి అవకాశం లభించింది వారికి.

సంపాయించి కూడబెట్టుకున్న సహనమంతా ఖర్చయిపోతున్నదే అని విచారపడింది హేమలత.

గిరిబాబుకి అంగబలమున్నది హేమాహేమిలు వస్తాదులు పహిల్వాన్‌లూ యింకామోటుగ చెప్పాలంటే గూండాలూవున్నారు పైకితేలకుండా మానసికంగా వక్సల్స్ గూడా వున్నారేమో అనుకున్నది హేమలత వెళ్లిపోవాలను కున్నడగానీ గిరిబాబు కనబడలేదు ఉడికిపోతున్నది భరించలేక పురాయించిందని గిరిబాబు బంధువులు గేలిచేస్తామోనని పస్తాయించింది.

తొమ్మిదోరోజు రానేవచ్చింది ఇవాళే త్రిపురాసుర సంహా మహిషాసురమర్దని, మొండిఘటమైన మహిషాసురుణ్ణి సంహరించింది నేడే కాలిక అయి నాలుకజాపి రక్తబీజుని రక్తం కిందబడకుండా వాడిని ఆకర్షిస్తూ శివుడుతాను వోడిపోతున్నట్టు వెనక్కునడిస్తే, రక్తబీజుడు గుడ్డిగా కాలికనాలుక మీదికి నడిచాడు వాడిరక్తపానం చేసింది దేవి ఇంక రక్తబీజులు లేరు.

తొమ్మిది రోజులూ కోల్డ్‌వార్ జరిగింది

నీపిల్లలు గూడా నీవల్లెనే పెళ్లాడుతారా? అన్నదో అడ బడుచైన యిల్లాలు.

మండి పోయింది హేమలతకి నేను పెళ్లాడలేదని గోవర్ధన గిరిధారివేపు వారు ఋజుపుచేశారు యెక్కడ పెళ్లాడాను? పెళ్లి కొడుకున్నాడా పెళ్లిలో రహస్యంగా జరిగింది అందామన్నా, మూడు జిల్లాలలో బహిరంగ సభలు జరిగి, కరపత్రాలు పంచి పెట్టబడ్డాయి, యేవిధంగానూ జరగలేదనీ, గోవర్ధనగిరిధారి ఆస్తిలో లా పరికారం నాకేమీ చెందదనీ, ఆయన స్వేచ్ఛ కోల్పోలేదని, అయినను పీడించే హక్కునాకు లేదనీ కోర్టు కెక్కినా వోడిపోతావనీ ఖర్చులు పెట్టుకుని వంచారు. రెండవ ప్రపంచయుద్ధంలో ఒకరి కరెన్సీ ఒకరు అచ్చువేయించి విమానంలో కిందిగాపోతూ ప్రజలమీ కి విసజిపే నవారట అలాగా అని యెదురుదాడి చేసింది హేమలత విసురుగా పచ్చి గుచ్చుకునే యిటెలలాగా వున్నాయా మాటలు,

ఉద్యోగం వెలిగిస్తున్నావని చెప్పకుంటున్నారే మగ వాళ్ళ మధ్యేనా? చిన్నప్పుడు గూడా, ఆడపిల్లలబడిలో చదవ వని, మగపిల్లలబడిలోనే చేరావని చెపితేవిన్నాలే అందుకవడి గాను, అన్నదో పిన్నత్తగారు.

డబ్బుకోసం గోవర్ధన గిరిధారి దగ్గరచేరినదాన్ని మగ వాళ్ళ మధ్య ఉద్యోగం చేయనా! వెరుస్తానా? మీఅబ్బాయి గోవర్ధనగిరిధారి యింట్లోయిద్దరు అతిధులనూ కోర్టు పనిమీద వచ్చిన పురుషులనూ తనబంధువులని వుంచి, హాస్పటల్లో

ఇంపేషంటుగావున్న తనపై అధికారిని వుంచి వచ్చం వండి వుంవమని చెప్పారు ఆ అధికారి భార్యా పురిటికి పుట్టింటి కెళ్లిం దిట ఆఫీసరికేమో వీరా టైపాయడట యెవరూలేరట గోవర్ధన గిరిధారిగారు తనతండ్రికి స్ట్రోక్ వచ్చిందని ఫోన్‌వస్తే మెయి లందుకుని వెళ్ళిపోయారండీ ఇంట్లో పరాయి మగవారినుంచి వెళ్తున్నాను, నిందపడుతుందేమోనని అలోచించారా గిరిధారి గారు. పోనీ పనిమనిషనన్నా తోడుపడుకో అని వుంచివెళ్ళలేదు తన జీతం హానిహానిగా పరిపోతున్నదనే గోవర్ధనగిరిధారిగారు మగవాళ్ళ ఆఫీసులో పనిప్పించారు నేను హెచ్చరించాను గూడాను మీకన్నరిచ్‌మాస్ రమ్మంటే యేమిచేయాలో యిప్పుడే చెప్పండి క్లీని పెద్దగానవ్వి చేయివిసిరి వెళ్ళిపోయారు. అని వనసచదివింది హేమలత త్రిశూలం గుచ్చుకుని రక్తమంతా కోల్పోయినట్టు పాలిపోయింది పిన్నత్త.

గిరిబాబు పింతండ్రి రిడైర్ట్‌జడ్జ్. మేనమామ ప్రాసి క్యూటర్ దాయాది అన్న అడిషనల్ కలెక్టర్ హోదాలోకి వెళ్లాడు బావ సబ్‌జడ్జీ. ఒకబావమరిది శాసన సభ్యుడు ఒకతమ్ముడు సర్జన్ వాళ్లూ పొద్దుపోక యుద్ధరంగంలోకి దూకారు.

అదేం మర్యాద! కక్షలు లేవ దీయాలనీ, మురాలు ముఠాలుగా విడదీయాలనీ అలోచిస్తూ రాకపోకలు బంద్‌చేస్తు న్నావు గతంనా స్తీ అనుకుని వస్తూపోతూవుంటే సమైక్యత పెరుగుతుంది కొత్తపార్టీ లేవదీసినట్టున్నది నీతరహా చూస్తే. దానికైనా మెంబర్స్ కావాలి నువ్వే సుప్రెమో కావాలని పిల్లలగూడా బంధుప్రీతి లేకుండా చేస్తున్నావు అన్నాడో వస్తాదు.

కార్యకరామతులకు సాయంలేకుండా ముళ్లబాటవేసు కుంటున్నావు వివాహాదులు జరుపుకొరా? ఓ ఒడ్డు పట్టించేవారూ వోటుబజం కాసేవారూ వద్దా?

సభ్యులను చేర్పేందుకు గూడా సమర్థులైన వారుండాలి. లేకపోతే నీపార్టీలో చీలికలేర్పడి డిసిడెంట్సు తేలుతారు నిన్నూ నీపిల్లల్నె విడదీయచ్చు మమ్మల్ని నమ్ముకుంటే మేము ముం దుగా నీకురాబో ప్రమాదం సూచించి వార్త అందిస్తాము. అన్నాడో కాండో.

అందరు మనసులో వున్నదనేందుకు అవకాశమిచ్చింది హేమలత నిటారుగా నిలబడి కాపీగా అన్నది.

మీ రనేవి సబబుగాలేవు, మీరు మీమీ అంతరాత్మలనడిగి తెలుసుకోండి మీలో యెవరైనా వీ అవసరానికి గోవర్ధన గిరి ధారిగారిని దర్శించని వారూ, వారింటికి రానివారూవున్నారా మీపన్లు నెరవేరేందుకు చెంచాగిరీ చేయనివారున్నారా? కాకా పట్టని వారున్నారా? ప్రదక్షిణలు చేయని వారున్నారా? గోవర్ధన గిరిధారిగారు మీలో యెవరి వద్దనుంచి అయినా డబ్బుదండు కున్నారా అ పనిజరిగి వుంటే నన్ను ఉద్యోగంలో యిరికిం చట మెదుంకు? నా ఆపదలో యెవరైనా వచ్చారా? నా అవస రానిగానీ లేవలేనప్పుడుగానీ యెవరైనా ఆదుకున్నారా? సేవ చేశారా.

ఇవి మీకు తెలుసా? సెవెన్‌వండర్సున్నాయి. అవేవసగా వసికూనసెత్తుకుని తనవీధిలోకివస్తే గోవర్ధనగిరిధారిగారి భయ పడిపోయి. యెవరూ చూడకముందు బండీయెక్కించి తోలేస్తూ,

నేడబ్బు తెచ్చిస్తా నువురావోకు అన్నారు. దేనికి వారివీధిలోకి వచ్చానో చెప్పేదా? వినగలరా? సాక్షులున్నారు నేడూసాక్ష్య మిస్తారు,

రెండోవండర్ ఇంటికెవరన్నా వస్తే పూసుకుతిరగనుట పిడికెడన్నం పెట్టనుట వచ్చినమంచినీళ్లివనుట కాని జెంటిల్ మెన్ అర్ధరాత్రి అతిధివచ్చినా అన్నంపెండమని భోజనం పెట్టించారు నాచేత ఇది మీకు తెలుసా కొత్తబట్టలుపెట్టనుట నగరం చూపించునుట దిడక్కచేయండి డబ్బుయివ్వరు డబ్బుమీద అధికారంలేదని తేల్చుంది మూడోవండర్, పొరపాటున మే మిద్దరంకలిసి వెళ్తూకనిపించామా తెలియనివాళ్లు ఆమె యెవరు అని అడి.గారా? తెలిసినమనిషి. యేవోదోవ అడుగుతుంటే చెప్తన్నాఅన్నాడు గిరిధారి మావాళ్లు తారసిల్లినా అదేజవాబు.

నాలుగో వండర్ లియో అలెక్సి టాల్‌స్టాయ్ తన నుఫైని నాలుగవయేట పెళ్లాడాడు ఒకడైరీ రాసివుంచుకున్నాడు యెందుకనో స్త్రీలతో సయ్యాటలున్నాయందులో ఒకశుభ ముహూర్తాన నవ్వుతూ ఆడైరీని భార్యకిచ్చాడు దాపరికం లేని లైఫ్‌లీడ్‌చెయ్యాలని ఆశయమేమో జెంటిల్‌మేన్ అలాగా గోవర్ధనగిరిధారి వోశుభముహూర్తాన, తన పిత్రార్జితం మీద హక్కు, అధికారం వదులుకున్నానని లిఖిత పూర్వకంగా సాక్షి సంతకాంతో, లాయర్ సంతకమూ వున్న దస్తావేజు నాకు యిచ్చారు, నేను నిర్మోహిలాగావుండి, ప్రాప్తేసంతృప్యం లభతే మనుష్యః అనే సూక్తిననుసరించి, నాకెంతదక్కాలో అంతే దక్కుతుందని. రానిదిరాదూ సురాసురులకైనా పోనిది పోదూ భూసురులకైనా అనిపాడుకోవాలని గిరిధాం వుద్దేశం అవేశపడ

రాదు సీన్సు వేయరాదు అన్యాయం అనగూడదు. అయిదో వండర్ మరీయెక్కువమంది పిల్లల్ని తేలిగ్గా కనేసి ఇక్కడ పెడ్తున్నారుట అదిమోడరన్ ఉమన్ చేసే పని కాదుట అందు కని మోడరన్ లైఫ్ లీడ్ చేస్తున్నట్టు యెబార్షన్‌కి సిద్ధంచేశారు అంతాఫిక్స్‌చేశారుట గిరిబాబు బండీలోకూచో బెట్టి ఒకతో టీని తోడిచ్చి యెబార్షనిస్టు వద్దకితోలేశారు. కాని పనిఅయాక యిం టికి తేవటానికి రాలేదు తోటీయే ధైర్యంచెపుతూ యింటిదాకా తొడువచ్చి యింట్లో పక్కమీదుంచి వెళ్ళింది. గోవర్ధనగిరిధారి యింట్లోలేరు చిన్నపిల్లలు తోడున్నారు. రాత్రి పదకొండు వరకుమేలుకుని తలుపు తీశారు.

అమ్మాయివాళ డిశెబంర్ ముప్పై ఒకటి కొత్తసంవత్స రాన్ని ఆహ్వానిద్దామని రమ్మని ఆఫీసర్లొచ్చి, క్లబ్బుకితీసి కెళ్లారు డాడీని అని యెనిమిదేళ్లకొడుకు చెపితే తెలిసింది వాడే వేడిపాలు యిచ్చితాగమన్నాడు యెందుకు యెక్కడి కెళ్లానో పిల్లలకి తెలియదు.

తరువాతి అద్భుతం! నెలదిరక్కముందే ఒకబాంధవి తన కూతురికి సూడిదలివ్వమనీ నాచేతిమీదుగా పసుపూ కుంకం చలిమీడీ యిప్పించి పూలముడిపించే పండగ చేయించింది గిరిధారి యెంతో సంబరపడ్డారది చూసి. ఆరోవండర్. ఒక రాజాస్థానీ అతని ఫ్రెండూ నగలవ్యాపారంచేస్తూ, అందమైన చిన్నచిన్న నగలు పెట్టెలలో వుంచి ఒకపెట్టెలో పెట్టి అమ్మకా నికి తెచ్చారు. చూశారు కొనుక్కొమన్నారు. నన్నుయెన్ను కోమన్నారు ఒకకంఠాభరణల అయిదువేలు చిన్నదే సింపుల్‌గా నాజుగ్గావున్నది. మంచినగిషీ పొడులూ ముత్యాలూ,

ఇవి తీసుకుంటాను అన్నాడు.

అంతడబ్బెక్కడున్నదీ? అని ఆశ్చర్యపోయారు.

ఇంకేమీబాగాలేవు తీసుకొను అన్నాను వ్యాపారులు వెళ్ళి పోయారు. కాని రెండురోజుల తర్వాతే ఒకబంధువు వచ్చి గోలుగోలనయేడిచి అరెస్టవుతాను డబ్బు చెల్లించాలి అని మొత్తుకుంటే పరపతి వున్న గోవర్ధనగిరిధారి అప్పటికప్పుడు తీసి కెళ్ళి తాం ఖైవేలు రొఖ్కం అప్పుయిప్పించి అవసరానికి ఆదు కున్నారు వడ్డీలేదు జెంటిల్‌మేన్!

సెవెన్త్‌వండర్! నేనుపోతున్నాను మీకు మాయింటికి రాకుండా ఉండటంచేతనౌతుందా చూడాలి నాకు డైవోర్స్ యిప్పించగలరా? మాతాము నేనుసిద్ధం గోవర్ధన గిరిధారిని నావెంటపడకుండా పట్టుకోండి రానీయవద్దు చూతాం. అలా అహ అంటూనే హేమలత గదిలోకెళ్ళి తనపెట్టె అందుకుని. నడిచిపోయింది.

డ్రామాలో పతాక సన్నివేశం చూస్తున్నట్టు దిమ్మర పోయిన వారిలోకి చైతన్యం వచ్చింది.

వాకిట్లోకొచ్చారు అక్కడ అద్దెకారున్నది. పిల్లలు వచ్చే శారు కారు దగ్గరనిలబడ్డారు. డ్రైవర్ దిగనుంచుని చూస్తు న్నాడు యెవరైనాటిగారేమో అప్పుడే.

సరీగ్గారైలువేళ

వస్తున్నారా మేడమ్ యెకడికెళ్లాలి బాడుగకోపమే చూస్తున్నా అన్నాడుడ్రైవర్ వెనుకపీటుతలుపుతీశాడు పిల్లలెక్కె శారు వాళ్ళను కోసం చోటుంచిజరిగీకూచున్నారు.

లోపలకూచుని తలుపుమూసింది పెట్టె డిక్కిలోవుంచి వచ్చాడు డ్రైవరు.

స్టేషన్కు పోనీ! అన్నది హేమలత

గోవర్ధన గిరిధారి, తాంబూలం నములుతూ వచ్చాడు.

అవ్వుడే ప్రయాణమైనా వేం? దశమి వెళ్లేవరకూవుండవూ, ఈవూరినిండా నాఫ్రెండ్స్ లంచ్కి లాక్కెళ్తే వెళ్లాను కోడిరోస్టు తందూరి ఫిష్ తినిపించారు మంచివిదేశీ పానీయమిచ్చారు. అని నిలబడిచూశాడు అర్ధంగాక !నిలబడిచూస్తున్న బంధువుల వంకనవ్వుతూ చూశాడు.

లేడికిలేచిందే పరుగని, యిదిలాహఠాత్తుగా ప్రయాణ మౌతుందనే, దీన్ని నమ్మరాదని, దీన్నితేను అన్నాకాని మా వాళ్లుగేలిచేశారు దీనికి భయపడుకున్నానన్నారు. అది హేతు వాది దాంతో గెలవలేము అంటే వినలేదు. అని అందరిమొహాలు పరిశీలనగా చూశాడు గిరిబాబు,

మీ అందర్నీ వోడించినట్టున్నదే, వోడిన మొహాలలాగా ఉన్నాయి మీమొహాలు యేదో వండర్ చూస్తున్నట్టు నిల బడ్డారు అని కారుతలుపు తీసి ముందుసీట్లో కూచున్నాడు గిరి బాబు డ్రైవరొచ్చి చక్రింబట్టాడు.

స్టేషన్కుపోనీ అని చేతిగడియారం చూసుకున్నాడు గిరిబాబు ఈనవరాత్రాల దయవల్ల నాఫ్రెన్సంతా నన్ను కలుసుకున్నారు ఒక్కడూ వదల్లేదు. అందుకనే యింట్లో నేనెవరికీ అందలేదు. వస్తా టా.టా. అని యెడంచేయి వూపాడు గిరిబాటు. కారు కదిలిపోయింది.

•)•(•

కథా నిలయం
శ్రీకాకుళం